క్లుప్తంగా

జగన్ పాలన స్వర్ణయుగం



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

చింతలపూడి : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణయుగం వంటిదని సర్పంచ్ టి.భూపతి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు మళ్లీ సీఎం కావాలి అనే కార్యక్రమం ప్రగడవరం-2 సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ భూపతి అధ్యక్షతన నిర్వహించారు.

సంక్షేమంపైనే జగనన్న దృష్టి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

లింగపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి ఇంటికి పార్టీలు, కులమతాలకు అతీతంగా అనేక సంక్షేమఫలాలు అందిచటంతో పాటు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కోటగిరి ధీరాజ్ అన్నారు. శుక్రవారం శింగగూడెంలో వై ఏపీ నీడ్స్‌జగన్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, పథకాల శిలాఫలకాన్ని నాయకులు ఆవిష్కరించారు.

శ్రీవారి సేవలో దేవానందరెడ్డి

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి శుక్రవారం సందర్శించారు. కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.



పంటల నమోదులో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: తుపాను నేపథ్యంలో పంట నష్టం అంచనా వేసే విషయంలో నిర్లక్ష్యానికి తావివొద్దని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం భారీ వర్షాలకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకూ పంట నష్ట పరిహారం అందించి రైతులకు అండగా ఉందామన్నారు. పొలాల్లో నీరు తగ్గగానే వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పంట నష్టం అంచనాలు చేపట్టాలని ఆదేశించారు. జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, తహసీల్దార్ ఎస్ శారాశాంతి, ఎంపీడీఓ వేణు గోపాల్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

వర్జీనియా రైతులను ఆదుకుంటాం

కొయ్యలగూడెం: తుపాను వల్ల నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హామీ ఇచ్చారు. దిప్పకాయలపాడు సమీపంలో దెబ్బతిన్న వర్జీనియా పొగాకు తోటలను ఆయన ఏడీఏ బుజ్జిబాబుతో కలిసి పరిశీలించారు. ఏఓ చెన్నకేశవులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది

టి.నరసాపురం: వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురంలో దెబ్బతిన్న వేరుశెనగ పంటను మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, దేవరపల్లి ముత్తయ్య, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు కన్నం సర్వేశ్వరరావు, నల్లూరి శ్రీనివాసరావు, నిరీక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని మళ్లించేందుకు చర్యలు

పోలవరం రూరల్: పోలవరం మండలం కొత్తపట్టిసీమ గ్రామంలో వర్షపు నీటిని బయటకు మళ్లించేందుకు పనులు చేపట్టారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఐటీడీఏ పీఓ ఎం .సూర్యతేజ ఆదేశాలతో కొవ్వాడ కాలువ ఏఈ ఎం.రాహుల్ భాస్కర్, సర్పంచ్ మైగాపుల విజయదుర్గల ఆధ్వర్యంలో శుక్రవారం జేసీబీ మెషీన్‌తో డ్రెయిన్ తవ్వే పనులు చేపట్టారు. సుమారు 1 కిలోమీటరు పొడవునా డ్రెయిన్ తీసి తూరలు ఏర్పాటు చేస్తున్నారు. వర్షం నీరు కొవ్వాడ కాలువలోకి వెళ్లే విధంగా చేస్తున్నారు. దీంతో రైతులు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆనందిస్తున్నారు.



కొయ్యలగూడెం : దిప్పకాయలపాడు సమీపంలో వర్జీనియా తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

నేటి నుంచి పంట నష్టం పరిశీలన

పంటల నష్టం అంచనా శనివారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ బి.సుమతి తెలిపారు. పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మండల వ్యవసాయ శాఖాధికారి ఎం .రాంబాబు, ఎంపీడీఓ జి.శ్రీనులతో కలిసి సమావేశం నిర్వహించారు. పంట నష్టం అంచనా వేసే విధానంపై అవగాహన కల్పించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించే విషయంలో సహకరించాలన్నారు. ఇందుకు వీఆర్ఓ, సెక్రటరీ, వ్యవసాయ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేశామన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

లింగపాలెం: పంట నష్టపోయిన రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. తుపాను వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను నిష్పక్షపాతంగా పరిశీలించి అందరి వివరాలను సేకరించాలని సూచించారు. ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం, తహసీల్దార్ మురళీకృష్ణ, వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ మాట్లాడుతూ మూడు రోజుల్లో నష్టం అంచనా వివరాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తొండిపాక పరిధిలో పంట నష్టం పరిశీలన

కుక్కునూరు: మండలంలోని తొండిపాక పంచాయతీ పరిధిలో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి బాలాజీ శుక్రవారం పరిశీలించారు. పంట నష్టాన్ని నమోదు చేశారు. మాధవరం సచివాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఆదివారం వరకు పంటనష్టాన్ని అంచనా వేస్తామన్నారు. ఈ మేరకు విస్తృత ప్రచారం చేస్తామన్నారు. వీఓఏలు శ్రీహర్ష, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పంట రక్షణ చర్యలు చేపట్టాలి

ద్వారకాతిరుమల: భారీ వర్షాలకు నీట మునిగిన పంటల సంరక్షణకు రైతులు తగు చర్యలు చేపట్టాలని మండల ఉద్యాన అధికారి ఎ.దేవదానం సూచించారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం, రామన్నగూడెం, వేంపాడు, పంగిడిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఉద్యాన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల సంరక్షణకు పలు సూచనలు చేశారు.

రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం: తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వర్షం తీవ్రతతో నియోజకవర్గంలోని ఎర్రకాలువ, తమ్మిలేరు రెండు జలాశయాలు డెడ్‌స్టోరేజ్ నుంచి నిండుకుండలా మారాయని అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో కుండపోత వర్షాలతో పంటలు నాశనం అయ్యాయని తెలిపారు. మూడు రోజుల నుంచి వ్యవసాయ క్షేత్రాల్లో అధికారులతో పర్యటిస్తున్నట్టు చెప్పారు. ప్రాథమిక అంచానా ప్రకారం వరి 5299 ఎకరాల్లో, మొక్కజొన్న 1637 ఎకరాల్లో, పొగాకు 1200 ఎకరాల్లో, వేరుశెనగ 670 ఎకరాల్లో, పత్తి 299 ఎకరాల్లో నష్టం సంభవించిందని తెలిపారు. వైఎస్సార్ సీపీ అధికారంలో వచ్చిన తొలి ఏడాదే ప్రకృతి విపత్తుల నుంచి రైతులకు సాయం అందించేందకు ప్రకృతి వైపరిత్యాల నిధిని రూ.2 వేల కోట్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కేటాయించారని గుర్తు చేశారు. దీని ద్వారా రైతులకు తక్షణ సాయం అందుతుందన్నారు. డిసెంబర్ 9 తన పుట్టిన రోజు వేడుక రద్దుచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతుల పంటనష్టాలపై మంత్రులతో మాట్లాడేందుకు వెళుతున్నానని చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు చనమాల శ్రీనివాస్, గురజాల పార్థసారథి, మిడతా రమేష్, వెంప ఐజక్, బత్తిన చిన్న, పెసరగంటి త్రిమూర్తులు, డేవిడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎలీజా

వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

కొయ్యలగూడెం: స్థానిక జాతీయ ప్రధాన రహదారిపై ఆంధ్రా బ్యాంక్ సమీపంలో రంగా అభిమానులు ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని పరింపూడి సర్పంచ్ ముప్పిడి విజయ కుమారితో కలిసి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం ఆవిష్కరించారు. బాలరాజు మాట్లాడుతూ వంగవీటి రంగా బడుగు, బలహీనులకు అండగా నిలబడ్డారని, ఆ ప్రయత్నంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. విగ్రహ ఏర్పాటులో చోడిపిండి సుబ్రహ్మణ్యం, మేకల అన్నవరం, మంచాల వెంకయ్య నాయుడు సేవలను అభినందించారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సుంకర వెంకటరెడ్డి, గొడ్డటి నాగేశ్వరరావు, చింతల వెంకటరమణ, గంజిమాల రామారావు, దాసరి విష్ణు, ఆరేటి సత్యనారాయణ, మట్టా సత్తిపండు, పారేపల్లి రామారావు, తుమ్మలపల్లి గంగరాజు, జ్యేష్ట రామకృష్ణ, విగ్గిన సూరిబాబు, నూకల రాము, కట్టా సత్యనారాయణ, దారం సత్తిరాజు, ననమండ్ర కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

సొసైటీ చైర్మన్‌గా కిలారపు

ద్వారకాతిరుమల: మండలంలోని తిరుమలంపాలెం సొసైటీ నూతన చైర్మన్‌గా పంగిడిగూడెం గ్రామానికి చెందిన కిలారపు రుక్మిణినాథ్ (చిన్నా) శుక్రవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. భోగరాజు చిన్ని అనారోగ్య కారణాల వల్ల ఇటీవల సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సిఫార్సు మేరకు చైర్మన్ పదవి రుక్మిణినాథ్‌ను వరించింది. తనకు సహకరిస్తున్న ఎమ్మెల్యే తలారికి, పంగిడిగూడెం పెదబాబుకి, ఇతర మండల నాయకులకు చిన్నా కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పంగిడిగూడెం సర్పంచ్ ప్రత్తిపాటి మహలక్ష్ముడు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మారగాని చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ గుమ్మడి శ్రీను, బోరుగడ్డ రాజారావు, బోరుగడ్డ సీతారామయ్య, గోటూరి వెంకటేశ్వరరావు, దంపనబోయిన మురళి, కట్టా త్రినాథ్, పరసా సుధాకర్, సాయిల నాగు, కుమార్‌బాబు, బంగారు శ్రీను, మొండి రాము తదితరులున్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కిలారపు

ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

లింగపాలెం : దివ్యాంగులు ఆత్మవిశ్వాంతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ధర్మాజీగూడెం భవిత కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు శుక్రవారం సందీప్, ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్‌బాబు చేతుల మీదుగా ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లు, దాతల సహకారంతో ఇచ్చిన బహుమతులను అందజేశారు. ఎంఈఓ జి.రవీంద్ర, సీఆర్ఎంటీ గుడిపూడి కుమార్ మంగళం, ఫిజియోథెరపిస్ట్ శ్రీనాథ్, ఐఈఆర్‌టీలు బి.భాగ్యలక్ష్మి, టి.మాణిక్యమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొరాయించిన ఎర్ర కాలువ గేటు

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం కేకేఎం ఎర్రకాలువ జలాశయం గేట్లను దింపుతుండగా నాలుగు గేట్లలో ఒక గేటు మొరాయించింది. ఇరిగేషన్ అధికారులు గేట్‌ను కిందికి దింపే చర్యలు చేపట్టారు. ఎర్రకాలువ జలాశయంలోకి శుక్రవారం ఇన్‌ఫ్లో తగ్గడంతో గేట్లను మూసివేసే చర్యల్లో ఈ పరిస్థితి ఏర్పడింది. గేటుకు తుక్కు, కర్ర దుంగలు అడ్డుతగలడంతో గేటు మొరాయించినట్టు ఇరిగేషన్ శాఖ ఏఈ భాస్కరరావు తెలిపారు. జలాశయం వరద ఇన్‌ఫ్లో తగ్గిందని, జలాశయం పూర్తి నీటిమట్టం 83.50 మీటర్లు కాగా ప్రస్తుతం 82.98 నీటిమట్టం ఉందని చెప్పారు.

సుఖ ప్రసవాలను పెంచాలి

కొయ్యలగూడెం: ప్రభుత్వాసుపత్రిలో సుఖ ప్రసవాలను పెంచాలని, ఆదిశగా వైద్యులు, క్షేత్ర స్థాయి సిబ్బంది కృషి చేయాలని ఏలూరు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శర్మిష్ట ఆదేశించారు. శుక్రవారం కొయ్యలగూడెం ప్రభుత్వాసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టీలను తనిఖీ చేశారు.

























‘ఆడుదాం.. ఆంధ్ర’ను విజయవంతం చేద్దాం

బుట్టాయగూడెం: ప్రతిభావంతులైన కీడాకారులను వెలుగులోకి తీసుకురాడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ప్రారంభంకానున్న ఆడుదాం.. ఆంధ్రా (ఇది అందరి ఆట) క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరారు. ఈ పోటీల నిర్వాహణకు ప్రతి సచివాలయంలో క్రీడా సామగ్రి అందుబాటులో ఉంచామన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబ్బడ్డీ, ఖోఖో వంటి క్రీడలు నిర్వహిస్తారని, 15 సంవత్సరాలు పైబడిన వారంతా పాల్గొనవచ్చని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెంలో క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

ఆటల్లోనూ నైపుణ్యం ప్రదర్శించాలి

లింగపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్టా సురేష్ గ్రామ సచివాలయ కార్యదర్శులకు క్రీడా పరికరాలను అందజేశారు. యువత విద్యతోపాటు ఆటల్లోనూ నైపుణ్యం ప్రదర్శించాలని అన్నారు. ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం మాట్లాడుతూ మండలంలో ఇప్పటికి 1,400 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు చెప్పారు. ప్రతి సచివాలయానికీ మూడు క్రికెట్ కిట్లు, మూడు వాలీబాల్స్‌తో కూడిన ఒక నెట్, రెండు టెన్నీకాయిట్స్ 1 నెట్, బ్యాడ్మెంటెన్ నెట్, నాలుగు బ్యాట్లు అందిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని 19 గ్రామ సచివాలయాలకు ఈకిట్లను పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత ముసునూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ రత్న కుమార్, పార్టీ మహిళా నాయకురాలు విమల తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కిట్ల అందజేత

టి.నరసాపురం: గ్రామీణుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడుతుందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. కార్యదర్శులకు ఆడుదాం ఆంధ్రా కిట్‌లను అందించారు. ఎంపీపీ దారబోయిన లక్ష్మి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సునంద, దేవరపల్లి ముత్తయ్య, బోళ్ల రంగారావు, నిరీక్షణరావు, ఎంపీటీసీ నార్లపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

కామవరపుకోట: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండలంలోని 16 గ్రామ సచివాలయాలకు చెందిన కార్యదర్శులకు క్రికెట్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మరిడియా, కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష, కార్యదర్శి జీడీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పోలిమెట్ల ప్రశాంత్, మండల విద్యాశాఖ అధికారులు డి.సుబ్బారావు, చిన్నం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





షష్ఠి ఉత్సవాలకు అంకురార్పణ

కొయ్యలగూడెం: శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాలు 17 నుంచి ప్రారంభం కానున్నట్టు బ్రహ్మశ్రీ అనిపెద్ది నరసింహాశర్మ మూర్తి పేర్కొన్నారు. స్థానిక తాడేపల్లిగూడెం రోడ్డులోని సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద పందిరిరాట ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.













